క్లుప్తంగా

రేపటి నుంచి సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు


వేదావతి హగరి ఒడ్డున వెలసిన సంగమేశ్వరుడు

బొమ్మనహాళ్: మండలంలోని శింగానహళ్లి సమీపంలోని వేదావతి చిన్న, పెద్ద హగరి నదుల కలిసే కూడలిలో వెలసిన సంగమేశ్వర స్వామి ఉత్సవాలకు ముస్తాబైంది. హంపయ్య పౌర్ణమి రోజున కర్ణాటకలోని హంపి విరుపాక్షస్వామితో పాటు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 101 రథోత్సవాలు జరగనున్నాయి. ఈనెల 23న వేదపండితుల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు సంగమేశ్వరస్వామి విగ్రహాలను శింగానహళ్లి గ్రామం నుంచి ఊరేగింపుగా సంగమేశ్వరాలయాకి చేరుస్తారు. 24న సాయంత్రం 5 గంటలకు రథోత్సవం జరుగుతుంది. 25,26,27 తేదీల్లో జాతర, రుద్రాభిషేకం, టెంకాయల వేలం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం


శెట్టూరులో పోలీసు కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

శెట్టూరు: నియోజకవర్గంలో ప్రశాంత ఎన్నికలే లక్ష్యమని డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం శెట్టూరు, తిప్పనపల్లి గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రెండు గ్రామాల్లో ప్రధాన రోడ్లపై పోలీసులు, బలగాలు ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ప్రజలు స్వచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ప్రజలకు భరోసా కల్పించారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు పర్యటించి, ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల వేళ ప్రజలకు పూర్తి స్థాయిలో పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, హింసకు పాల్పడేవారిపై చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐ రాంభూపాల్, బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుమిత్ కుమార్ శర్మ, 60 మంది సిబ్బంది పాల్గొన్నారు.

రంగయ్యకు బీఫాం


కళ్యాణదుర్గం అభ్యర్థి రంగయ్య బీఫాంను ఆయన తరఫున సోదరుడు కృష్ణకు అందిస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం: హిందూపురంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యకు ఆదివారం బీఫాం అందించారు. ఆయన తరపున సోద రుడు కృష్ణ అందుకున్నాడు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బి. నవీన్ నిశ్చల్, నియోజకవర్గ పరిశీలకుడు వలివేటి రాజారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యక్తిగత సహాయకుడు తుకారాం బీఫాం అందించారు.

మెట్టు సహకారంతో నీటి సమస్య పరిష్కారం


ట్యాంకర్ ద్వారా గ్రామస్తులకు నీటిని సరఫరా చేస్తున్న సర్పంచ్

రాయదుర్గం రూరల్: మండలంలోని చదం గ్రామస్తుల నీటి సమస్యను ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సొంతంగా ట్యాంకర్ ఏర్పాటు చేసి పరిష్కరించినట్లు సర్పంచు వెంకటేశులు తెలిపారు. గత వారంలో ప్రచారానికి వచ్చిన సమయంలో ఎస్సీ, బీసీ కాలనీల్లో నీటి సమస్య ఉందని మెట్టు గోవిందరెడ్డి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన ..వైఎస్సార్‌సీపీ నాయకులు గురునాథ్‌రెడ్డితో కలిసి ట్యాంకర్‌తో నీరు సరఫరా చేయించినట్లు తెలిపారు.

ముమ్మరంగా మరుట్ల రహదారి నిర్మాణ పనులు


కూడేరులో రోడ్డు పనులు చేస్తున్న దృశ్యం

కూడేరు: కూడేరు–మరుట్ల రహదారి నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కూడేరు నుంచి అంతరగంగ, ఇప్పేరు, కలగళ్ల గ్రామాల మీదుగా తారు రోడ్డు నిర్మాణానికి రూ. 6.4 కోట్లు మంజూరయ్యాయి. కూడేరులో కలగళ్ల రోడ్డు క్రాస్ నుంచి మట్టి, కంకర పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లను తొలగించారు. గతంలో మరుట్ల రోడ్డు గుంతలు పడి అధ్వానంగా ఉండడంతో ఆయా గ్రామాలకు వెళ్లేందుకు వాహనదారులు ఇబ్బందులు పడేవారు. విశ్వేశ్వర రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు.

సంక్షేమ పాలనను స్వాగతించండి

- వ్యాసాపురం, రాయంపల్లి ఎన్నికల ప్రచారంలో వై.విశ్వేశ్వరరెడ్డి


వ్యాసాపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి


రాయంపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఉరవకొండ: సంక్షేమ పాలనను మరోసారి స్వాగతించాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని వ్యాసాపురం, రాయంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టారు. ఈసందర్భంగా వ్యాసాపురం గ్రామ నాయకులు ఉలిగప్ప, ఎంపీటీసీ సభ్యురాలు లీలావతి, మాజీ సర్పంచ్ నాగమ్మ, నాయకులు వన్నూర్‌స్వామి, బసప్పస్వామి, సన్నప్పరెడ్డి, మల్లికార్జునరెడ్డి, పాపన్న కిష్టప్ప తదితరులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు రెండు సార్లు బటన్ నొక్కి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో ప్రజలు అడుగడుగునా స్వాగతం పలికారు.

రాయంపల్లిలో విశ్వకు జన నీరాజనం: మండలంలోని రాయంపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థికి గ్రామస్తులు జననీరాజనం పలికారు. గ్రామ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి తదితరులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, పార్టీ రాష్ట్ర నాయకులు తేజోనాథ్, అశోక్, నెరిమెట్ల సర్పంచ్ యోగేంద్రరెడ్డి, నింబగల్లు ఈశ్వర్, హనుమప్ప, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యం..

బెళుగుప్ప: అనంతపురంలోని శ్రీసెవెన్ కన్వెన్షన్ హాల్‌లో ఎర్రగుడి గ్రామ సర్పంచ్ ప్రకాశ్‌రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి, మౌనిక వివాహం ఆదివారం జరిగింది. వివాహ వేడుకకు ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విశ్వేశ్వరరెడ్డి నామినేషన్‌కు తరలిరండి

విడపనకల్లు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి నామినేషన్‌కు సోమవారం పెద్ద ఎత్తున తరలిరావాలని మండల కన్వీనర్ బసన్న, జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, సీనియర్ నాయకులు కరణం భీంరెడ్డి,ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్నలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. మండలంలోని పెద్దెనిమిది గ్రామాల నుంచి పార్టీ నాయకులు, మహిళలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీసీ సెల్ నాయకులు, ఎస్సీసెల్ నాయకులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు ఉదయం తొమ్మిది గంటలకు ఉరవకొండకు చేరుకోవాలని నాయకులు కోరారు.

పల్లెల్లో విస్తృత ప్రచారం

విడపనకల్లు: మండలంలోని హావళిగి, గడేకల్లు,పాల్తి,విడపనకల్లు, మాళాపురం,పెద్ద కొట్టాలపల్లి తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఈనెల 22న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి నామినేషన్ వేస్తున్నాడని, ప్రతి ఒక్కరూ తరలిరావాలని ఆహ్వాన పత్రికలు అందించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ భరత్ రెడ్డి, ఎంపీపీ, కరణం పుష్పావతి, సర్పంచు సుశీల, వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, సర్పంచు గీతమ్మ, ఎంపీటీసీలు రాజమ్మ,కళావతి, కురుబ రాజశేఖర్, రఘురాం వడ్డే మడకశిర, శీనాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరరెడ్డి నామినేషన్‌కు తరలిరండి

బెళుగుప్ప: ఉరవకొండ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వై.విశ్వేశ్వరరెడ్డి సోమవారం ఉరవకొండలో నామినేషన్ వేసే కార్యక్రమానికి మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, జడ్పీటీసీ సభ్యురాలు మమతలు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గ్రామాల్లో పార్టీ ఎంపీటీసీలు, పార్టీ మద్దతు సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు నామినేషన్‌కు తరలిరావాలని విస్తృత ప్రచారం చేపట్టారు. ఉదయం 8.00 గంటలకు ఉరవకొండలో పార్టీ శ్రేణులతో కలసి ర్యాలీ చేపట్టిన అనంతరం విశ్వేశ్వరరెడ్డి నామినేషన్ వేస్తారని పేర్కొన్నారు .ఈకార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, సహకార సంఘాల అద్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, పార్టీ ప్రచార కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు పాటిల్ నాగిరెడ్డి ,వ్యవసాయ కమిటీ మండల అద్యక్షులు ముత్యాలరెడ్డి, రామేశ్వరరెడ్డి , పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకలు కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


అంకంపల్లిలో నామినేషన్‌కు ఆహ్వానిస్తున్న సర్పంచ్ రుద్రానంద, ఎంపీటీసీ ప్రభావతి


నామినేషన్‌కు ఆహ్వానిస్తున్న నాయకులు

కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక


వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ నేత ఉమా

కళ్యాణదుర్గం: కాంగ్రెస్ పార్టీ నుంచి పలు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరాయి. మండలంలోని గోళ్ల గ్రామానికి చెందిన సుమారు 6 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు సమక్షంలో కాంగ్రెస్‌కు చెందిన హోటల్ తిప్పేస్వామి, సంజీవరెడ్డి, కృష్ణమూర్తి, పి.మోహన్, నాగేంద్ర, మహేష్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ సీనియర్ నాయకులు గోళ్ల సూరి, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రెహమాన్, జయరామిరెడ్డి, శ్రీరాములు, నారాయణ, శివన్న, అంజి పాల్గొన్నారు.

చెలిమేపల్లిలో ప్రచారం


వైఎస్సార్‌సీపీలోకి ఆంజనేయులు తదితరులను ఆహ్వానిస్తున్న తలారి కృష్ణ

బ్రహ్మసముద్రం : మండలంలోని చెలిమేపల్లిలో ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి తలారి కృష్ణ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు చెలిమేపల్లి అంజినేయులు, వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ కొండాపురం రాము, మండల బీసీ సెల్ నాయకుడు భైరసముద్రం లక్ష్మన్న, సంజీవ , ఆర్ఎంపీ డాక్టర్ బొమ్మయ్య, కై రేవు ప్రతాప్ , మంజు, పాలయ్య, విజయ్ , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోమారు సీఎం చేసుకుందాం


ఎనుములదొడ్డిలో అభ్యర్థి రంగయ్యకు స్వాగతం పలుకుతున్న మహిళలు


వైఎస్సార్‌సీలో చేరిన టీడీపీ సీనియర్ నాయకుడు మల్లికార్జున

- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

కుందుర్పి: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని త్వరలో జరగబోవు ఎన్నికల్లో అత్యధిక మెజారీతో గెలిపించి, మరోమారు సీఎం చేసుకుందామని కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తలారి రంగయ్య, నాయకులు ఉమామహేశ్వరనాయుడు ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని ఎనుములదొడ్డి, తెనగల్లు, కరిగానిపల్లి, తూముకుంట, బెస్తరపల్లి తదితర పంచాయతీల్లోని 10 గ్రామాల్లో తలారి రంగయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వందలాది మంది తప్పెట్లు పూలమాలలతో అభ్యర్థికి ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో వాల్మీకి, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ప్రచారం ప్రారంభించారు.

అమిలినేనిని గెలిపిస్తే..దోపిడీకి లైసెన్సు ఇచ్చినట్లే..

టీడీపీ అభ్యర్థి సురేంద్రబాబుకు ఓట్లేసి గెలిపిస్తే దోపిడీకి లైసెన్సు ఇచ్చినట్లేనని అభ్యర్థి తలారి రంగయ్య, నాయకుడు ఉమామహేశ్వరనాయుడు అన్నారు. టీడీపీ హయాంలోనూ, వైఎస్సార్ పాలనలోనూ సురేంద్రబాబే బీటీపీ కాలువ పనుల కాంట్రాక్టు చేశాడన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో సీఎం జగనన్న బీటీపీకి నిధులు కేటాయిస్తే చంద్రబాబు డైరెక్షన్‌తో కాలువ పనులు చేయకుండా సురేంద్రబాబు పనులను అడ్డుకున్నాడన్నారు. ఇటీవల టీడీపీ అభ్యర్థి అనంతపురం, బెంగళూరు నుంచి రౌడీలు, బౌన్సర్లను పిలిపించి, కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులు చేయించాడని గుర్తు చేశారు. అలాంటి వారిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానిక ప్రజలు కళ్యాణదుర్గం వదిలి వెళ్లిపోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అవినీతి రహిత పాలనను అందిస్తూ కళ్యాణదుర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని రంగయ్య కోరారు.

బెస్తరపల్లిలో ఈరలక్కప్ప ప్రచారం..

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య బెస్తరపల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన రోడ్‌షోలో మడకశిర వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు జయచంద్రనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ నాగరాజు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మాజీ సర్పంచ్ సుదర్శనరెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపీపీ అజయ్‌బాబు, సింగిల్ విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఈరాము, సర్పంచులు విజయ్, వెంకటేశులు, హనుమంతరాయుడు, అతావుల్లా, ప్రభాకర్ ఎంపీటీసీలు బసవరాజు, ఓనాథ్ నాయకులు లింగప్ప, బొమ్మలింగ, తిప్పేస్వామి, తిమ్మరాజు, గంగాధర, బీటీ రాము, బొమ్మయ్య, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కుందుర్పి: మండలంలోని ఎనుములదొడ్డిలో అభ్యర్థి తలారి రంగయ్య ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కురుబ ప్రకాష్, మల్లికార్జున,సురేష్ తదితర 20 కుటుంబాలు, రెండు రోజుల క్రితం టీడీపీలోకి వెళ్లిన భాస్కర్,చాకలి మంజునాథ్ తదితరులు తిరిగి సొంత పార్టీలో చేరారు. వీరికి తలారి రంగయ్య, నాయకులు ఉమామహేశ్వర్ నాయుడు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

నేడు తలారి రంగయ్య పర్యటన

కంబదూరు : మండలంలోని 15 గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సోమవారం రోడ్‌షో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. కర్తనపర్తి, కొత్తూరు, డీసీపల్లి, రాళ్లఅనంతపురం, చెన్నంపల్లి, కురాకులపల్లి, అయ్యంపల్లి, అచ్చంపల్లి, కోటగుడ్డం, ఒంటారెడ్డిపల్లి, జెల్లిపల్లి, రాళ్లపల్లి, మేళ్లకుంట, మంద, కుర్లపల్లి గ్రామాల్లో రంగయ్య రోడ్‌షోలు చేస్తారన్నారు.

జగన్ వెంటే ముస్లిం మైనార్టీలు


మెట్టు గోవిందరెడ్డితో మైనార్టీలు రహీస్ అహ్మద్, ఫైజుల్లా తదితరులు


పల్లేపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

రాయదుర్గంటౌన్: అన్ని వర్గాలకూ మేలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ వెంటే ముస్లిం మైనార్టీలు ఉంటారని 18వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ మైనార్టీలు నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో పేర్కొన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులుతో ప్రస్తావించాలని బలవంతంగా వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు తీసుకెళ్లి కాలవతో పార్టీ కండువాలు వేసి టీడీపీలో చేరినట్లు ప్రచారం చేయడంపై రహీస్ అహ్మద్, ఫైజుల్లా, ఇబ్రహీంసాబ్, జాఫర్, హుసేన్, ఘనిసాబ్‌లు తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం సాయంత్రం వారంతా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డిని కలిసి కాలవ తీరును ఎండగట్టారు. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు ఓటమి భయం పట్టుకుందన్నారు. కాలవ ఎన్ని గిమ్మిక్కులు చేసినా రాయదుర్గంలో ఘోర ఓటమి తప్పదన్నారు. రాయదుర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమన్నారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, నాయకుడు పోరాళ్ల శివకుమార్, కేశవరెడ్డి, జయరామిరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్ ఐనాపురం మంజునాథ, మాజీ కౌన్సిలర్లు నాగప్ప, రఘురాం, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు నజీర్, నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, రామాంజనేయులు, అజయద్‌యాదవ్, ఖాలిక్ పాల్గొన్నారు.

కాలవను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

రాయదుర్గం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు నాందీ అని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. పట్టణంలోని తన నివాసం వద్ద ఆదివారం విలేకరులతో మాట్లాడారు. లబ్ధిదారులే మా పార్టీకి స్టార్ క్యాంపెయినర్లుగా మారి ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులును ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు. 2014లో ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే, చీఫ్‌విప్‌గా, మంత్రిగా ఎదిగి ఆయన బాగుపడ్డారే తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. 2014లోనూ టీడీపీ 650 తప్పుడు హామీలిచ్చారు.. ఎన్ని నెరవేర్చారో ప్రజలకు చెప్పాలన్నారు.

రాజకీయాల్లో కొత్త ఒరవడి..

రాయదుర్గం రాజకీయాల్లో కొత్త ఒరవడి తీసుకురావాలన్నదే తన సంకల్పమని మెట్టు పేర్కొన్నారు. ప్రజలంతా సహృదయంతో ఈ ఒక్క చాన్స్ తనకే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి తనకంటూ ఓ మార్కు సంపాదించుకోవాలన్నదే ప్రధాన ధ్యేయమని గుర్తుచేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పోరాళ్ల శివ,రఘురామ్ పాల్గొన్నారు.

ఇంటింటా మెట్టుకు బ్రహ్మరథం

రాయదుర్గం: మండలంలోని పల్లేపల్లిలో ప్రచారం జోరందుకుంది. ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డికి ఇంటింటా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గౌని నాగరాజురెడ్డి, ముఖ్య నాయకులు పాటిల్ వాసుదేవరెడ్డి, గౌని సత్యనారాయణరెడ్డి, గౌని మోహన్‌రెడ్డి, గొల్ల చిక్కన్న, పాటిల్ సత్యనారాణరెడ్డి, ఓదే భాస్కర్‌రెడ్డితో కలిసి మెట్టు మాట్లాడారు..పల్లేపల్లి అంటేనే ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోట అని, వారంతా వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలిచారన్నారు. ఇటీవల గ్రామం నుంచి పార్టీలోకి చేరికలు పెరిగాయన్నారు. ఎన్నికల తేదీ నాటికి టీడీపీ సింగిల్ డిజిట్‌కే పరిమితం కాబోతుందన్నారు. రెండు రోజుల క్రితం టీడీపీ నుంచి బోయ వెంకటేశులు, గొల్ల జంపాలప్ప అనే ముఖ్య నాయకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన మెచ్చి, వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఎన్ని వేషాలు వేసినా ఘోరంగా ఓటమి తప్పదన్నారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీ గౌని నాగరాజురెడ్డి, పాటిల్ వాసుదేవరెడ్డి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఈ గ్రామం నుంచి భారీ మెజార్టీ సాధిస్తామన్నారు.

రాయదుర్గంటౌన్: రాష్ట్రంలో ఫ్యాన్ ప్రభంజనం తథ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని బీటీపీ రోడ్డులో జరిగిన కార్యక్రమంలో భారత చైతన్య యువజన పార్టీ(బీసీవై) నియోజకవర్గ అధ్యక్షుడు బంగి రమేష్ వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పార్టీ కండువాతో బంగి రమేష్‌తోపాటు సోదరుడు లక్ష్మన్న కుటుంబ సభ్యులను ఆహ్వానించారు.

మల్లేశ్వర స్వామి రథోత్సవానికి అంకురార్పణ


ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహిస్తున్న వేదపండితులు

ఉరవకొండ: ప్రసిద్ధిగాంచిన ఉరవకొండ మల్లేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు ఆదివారం కంకణధారణతో ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామికి సుప్రభాత సేవ, రుద్రాభిషేకం, గంగపూజ, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, దీక్షా కంకణ ధారణ, స్వస్తి పుణ్యావాచన, ధ్వజారోహణ, ఉత్సవాలకు అంకుర్పారణ నిర్వహించారు. నేడు స్వామి భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి కల్యాణోత్సవం, 23న స్వామి మహారథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

వైభవంగా జంబుకేశ్వరస్వామి కల్యాణోత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన స్వయంభూ జంబుకేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు కల్యాణోత్సవం నిర్వహించారు. బ్రాహ్మణ సంఘం, దేవదాయశాఖ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిపారు.

ముత్యాలపల్లకీ ఉత్సవం..

జంబుకేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా కల్యాణోత్సవం అనంతరం ఆదివారం సాయంత్రం ముత్యాలపల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఆలయం వద్ద ప్రారంభమైన ఊరేగింపు కోట, వినాయక సర్కిల్, బళ్లారి రోడ్డు, నేసేపేట వరకు కొనసాగింది.

సంక్షిప్త సమాచారం

దశభుజ మహా గణపతికి విశేష పూజలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఆత్మకూరు వీధిలో వెలసిన దశభుజ మహాగణపతికి ఆదివారం విశేష పూజలు జరిగాయి. ప్రతి ఆదివారం స్వామికి అభిషేకం, పూజలు నిర్వహిస్తారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

శెట్టూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను వైఎస్సార్‌సీపీ మహిళ నాయకురాలు చందన శివాజీ కోరారు. మండలంలోని కనకూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశులు, ఎంపీటీసీ ప్రహ్లాద, నాయకులు సిద్దలింగప్ప, రవి, గురుస్వామి, రామాంజినేయులు, బాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీలోని 10,11 వార్డుల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్ ఆదివారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి షేక్షా, బోయ గణేష్, రామాంజి, తిప్పమ్మ, చిన్నరాయుడు, ఫక్రు, గణేష్, ఇలియాజ్, శిల్ప, అజ్జు, బాష, మంజుల, మహాలక్ష్మి, ప్రియాంక, నాని, తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా విక్రేతపై కేసు

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని మంగళకుంట గ్రామంలో ఆదివారం నాటు సారా విక్రయిస్తున్న ఎరుకుల నారాయణప్పపై పోలీసులు కేసు నమోదు చేశారు. అతని నుంచి 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

అపూర్వ సమ్మేళనం

ఉరవకొండ: మండలంలోని వై.రాంపురం ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల 1995–96 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం సమ్మేళనమయ్యారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు జానికి అధ్యక్షతన సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్థులు 60 మంది పాల్గొన్నారు. గురువులు విరుపాక్షప్ప, కరిబసప్ప, కృష్ణమూర్తి, శివానంద, సుధాలను సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మర్రిస్వామి, రుద్రానందలక్ష్మి, మంజుల, నీలకంఠ, రామదాసు, మహేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

చెక్‌పోస్టులో కర్ణాటక మద్యం పట్టివేత

విడపనకల్లు: మండలంలోని డొనేకల్లు చెక్ పోస్టు వద్ద 4,610 లీటర్ల మద్యం,వివిధ రకాల మద్యం బాటిళ్లు ఆదివారం సీజ్ చేశారు. మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఖాజా హుస్సేన్ తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

గుమ్మఘట్ట: ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని బేలోడు, నేత్రపల్లి గ్రామాల్లో ఆదివారం అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

సజావుగా ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

రాయదుర్గంటౌన్: పట్టణంలోని మోడల్ స్కూల్‌లో 2024–25 సంవత్సరం ఆరో తరగతి ప్రవేశాలకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 485 మంది దరఖాస్తు చేసుకోగా, 434 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ తోట వెంకటేశులు తెలిపారు. ఫలితాల అనంతరం రోస్టర్ రిజర్వేషన్ల ప్రకారం 6వ తరగతిలో ప్రవేశానికి సీట్ల భర్తీ ఉంటుందన్నారు.

26న సీతారామ, ఆంజనేయ, ధ్వజస్తంభ ప్రతిష్ట

కూడేరు: మండలంలోని అరవకూరులో రూ.1.5 కోట్లతో నూతనంగా రామాలయం నిర్మించారు. ఈ నెల 24 నుంచి 26 వరకు నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి, ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. 24న గంగ పూజ, దీక్షా హోమం, మహా మంగళహారతి, 25న గణపతి, నవగ్రహాల పూజలు, శయ్యాదివాసం, 26న ఉదయం 8:40 నిమిషాలకు సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ, ధ్వజస్తంభ ప్రతిష్ట ఉంటుందన్నారు.